ఓట్ల కోసం మళ్లీ మోసం

మొదటిపేజీ తరువాయి...

ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. 'పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు దండుకోవడం కోసం ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తానని చెప్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని ప్రకటించి, మాట తప్పినందుకు రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి. రుణమాఫీ కోసం బీఆర్ఎస్ చేసిన పోరాటానికి భయపడే సీఎం ఈ ప్రకటన చేశారు. ఎకరానికి రూ.15వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇంకా ఎందుకు అమలు చేయడం లేదు? వ్యవసాయ కూలీలకు 12వేలు ఇస్తామని నమ్మబలికి, అధికారంలోకి వచ్చాక ఎందుకు ఇవ్వడం లేదు? మహాలక్ష్మి పథకం కింద పేద మహిళలకు ప్రతినెలా 2500 ఇస్తామన్న హామీ ఏమైంది? రూ.4 వేలకు పెంచుతామన్న పింఛన్లు ఎప్పటి నుంచి ఇస్తారు? ఇచ్చిన హామీలను అమలు చేసే చిత్తశుద్ధిలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేవలం ఓట్ల కోసమే పాత హామీలను కొత్తగా ఇస్తున్నది. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే హామీలకు కొత్త తేదీలు ప్రకటిస్తున్నది. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకం కోల్పోయారు' అని సీఎం రేవంత్‌రెడ్డిపై ఎక్స్‌వేదికగా ఫైర్ అయ్యారు.

ఫొటో పెట్టి నివాళులు అర్పించాం

- ఎస్సీ అభివృద్ధిశాఖ వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ): ట్యాంక్‌బండ్ వద్దనున్న 125 అడుగుల మహా అంబేద్కర్ విగ్రహం ముందు ఫొటో పెట్టి నివాళులు అర్పించినట్టు ఎస్సీ అభివృద్ధి శాఖ సోమవారం వివరణ ఇచ్చింది. అంబేద్కర్ జయంతి రోజున మహా అంబేద్కర్‌కు ప్రభుత్వం అలంకరణ చేయకపోవడంపై 'అలంకరణకు నోచుకోని అంబేద్కర్' పేరుతో నమస్తే తెలంగాణ దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఎస్సీ అభివృద్ధిశాఖ ఈ కథనంపై వివరణ ఇస్తూ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రజలు సందర్శించుకునేలా గేట్లు తెరిచే ఉంచామని పేర్కొంది. విగ్రహం ముందు అంబేద్కర్ ఫొటో పెట్టి పూలమాలలు వేసి నివాళులు అర్పించినట్టు వివరించింది.

గ్యారెంటీలతో బురిడీ

నాలుగు నెలల్లోనే తెలంగాణ ఆగమాగం

- ప్రజలు 'వద్దురో కాంగ్రెస్' అంటుండ్రు
- ఆ పార్టీకి కర్రుకాల్చి వాతపెట్టాలి: హరీశ్
- కాంగ్రెస్ కండ్లు తెరిపించటానికే జలదీక్ష
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ సర్కారు గారడీ
- నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్పీ


గద్వాలలో జలదీక్షలో నినదిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

గద్వాల, ఏప్రిల్ 15: కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే తెలంగాణను ఆగం చేసిందని, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు 'వద్దురో కాంగ్రెస్ సర్కారు' అంటున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం గద్వాలలోని పాత బస్టాండ్‌లో తాగునీటి సమస్య తీర్చాలని, కర్ణాటక నుంచి ఐదు టీఎంసీల నీటిని విడుదల చేసి ప్రజల దాహార్తి తీర్చాలన్న డిమాండ్‌తో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి జలదీక్ష చేపట్టారు. ఈ దీక్షకు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు హరీశ్‌రావు సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్యే బండ్లకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హరీశ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి గ్యారెంటీల పేరుతో బురిడీ కొట్టించి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చాక గ్యారెంటీలను విస్మరించిందని దుయ్యబట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని, తద్వారా కర్రుకాల్చి వాతపెట్టాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజలు, రైతులు తాగు, సాగునీటికి ఇబ్బందులు పడుతుంటే ఇక్కడి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి అక్కడి ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయించాలన్న ధ్యాస రేవంత్ సర్కారుకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటిని విడుదల చేయించే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. నారాయణపూర్ డ్యాం నుంచి 5 టీఎంసీలు విడుదల చేయించాలని డిమాండ్ చేశారు.

రేవంత్‌కు మాటలెక్కువ.. చేతలు తక్కువ

సీఎం రేవంత్‌కు మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అని హరీశ్ విమర్శించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో ఏనాడూ నీటికి, కరెంటు కోసం ఎవరూ దీక్ష చేయలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వంద రోజుల్లోనే 222 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నిర్లక్ష్యాన్ని ఎండగట్టి సర్కారు తెరిపించటానికే ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి జలదీక్ష చేపట్టారని తెలిపారు. గతంలో నెట్టెంపాడు ద్వారా 20 వేల ఎకరాలకు నీరు పారడమే కష్టంగా ఉంటే, కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1.4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిందని వెల్లడించారు. ఎంపీ ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి బీజేపీ తాపత్రయపడుతున్నదని ధ్వజమెత్తారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. మంచినీటి సమస్య తీర్చడానికే తాను జలదీక్ష చేపట్టినట్టు గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. ప్రజలు నీటి కోసం తండ్లాడుతుంటే సర్కారు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ ప్రజలను గారడీ చేసిందని దుయ్యబట్టారు. నడిగడ్డ ప్రజల దాహార్తి తీర్చడానికి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా జలదీక్ష చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు పాలన గాలికొదిలి కొందరు ఏసీ గదుల్లో ఉంటుండగా, మరి కొందరు క్రికెట్ మ్యాచ్‌లు చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలు గోస పడుతున్నారని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోనే 2,500 ఎకరాల్లో పంట నష్టపోయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. నడిగడ్డలో 99 శాతం ఓట్లు బీఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌కే వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కొల్లాపూర్ ఇన్‌చార్జి అభిలాశ్ రావు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

- అంబేద్కర్‌ను అవమానించిన సీఎం
- రాజ్యాంగ నిర్మాతపై ప్రతీకార రాజకీయం
- దళితుడు కాబట్టే అవమానించారా?
- బీఆర్ఎస్ నేత ప్రతినిధి దాసోజు శ్రవణ్
- సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ

హైదరాబాద్, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ): ప్రతీకార రాజకీయాల కోసం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించిన సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్మారక చిహ్నమైన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయకుండా కాంగ్రెస్ సర్కార్ అవమానించిందని ఆవేదన వ్యక్తంచేస్తూ రేవంత్‌రెడ్డికి సోమవారం బహిరంగ లేఖ రాశారు. మాజీ సీఎం కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డికి ఉన్న దురభిమానం, అహంకారం, ప్రతీకార రాజకీయాలతోనే రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచారని ఆరోపించారు. అంబేద్కర్ దళితుడని ఆ మహనీయుడిని అవమానిస్తారా? అని ప్రశ్నించారు. అంబేద్కర్‌ను అవమానపరిచిన రేవంత్‌రెడ్డి అగ్రవర్ణ దురహంకారాన్ని బయటపెట్టుకున్నారని దుమ్మెత్తిపోశారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ నిర్మించారన్న కారణంతో సీఎం తన రాజ్యాంగ బాధ్యతను విస్మరించారని అనుకోవాలా? లేదంటే, రాజకీయ ప్రతీకారం ద్వేషంతో ఈ చర్యకు పాల్పడ్డారనుకోవాలా? అని నిలదీశారు.

NATIONAL INSTITUTE FOR MICRO, SMALL & MEDIUM ENTERPRISES (ni-msme)
(An Organisation of Ministry of MSME, Govt. of India) Prakriti Environment Society
(Implementing Agency for Nizamabad Turmeric Cluster)
Plot No.89, Ground Floor, Venkateshwara Enclave, Qutbullapur, Jeedimetla, Hyderabad-500067. Mob: 9059717016
Email: prakritipes@yahoo.com, Website: www.prakritipes.org

NIT No. 3/TURMERIC/2024 Date: 15.04.2024

RE-TENDER NOTICE

Sealed Tenders in two cover system are invited by The President, Prakriti Environment Society, the Implementing Agency of Nizamabad Turmeric Cluster from the reputed Machinery manufacturers/ Suppliers/ Authorized Dealers to supply, erection and commissioning of machineries, equipment and its accessories for the common facility Centre at Manoharabad Village, Jakranpally Mandal, Nizamabad District, Telangana under the Scheme of Fund for Regeneration of Traditional Industries (SFURTI), Ministry of MSME, Government of India.
The Tender document can be downloaded from the website **www.prakritipes.org** or obtained from the office of the Implementing Agency. Last date for submission of tender is **30.04.2024 up to 5.00 PM.**

Sd/- President
Prakriti Environment Society

అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎన్నడూ గౌరవించలే

మొదటిపేజీ తరువాయి...

జయంతి సందర్భంగా 125 అడుగుల అతిపెద్ద విగ్రహానికి ముఖ్యమంత్రి, మంత్రులు నివాళులు అర్పించకపోవడమే కాకుండా, ప్రాంగణం గేటు మూసివేసి అవమానించారని ఆవేదన వ్యక్తంచేశారు. వారు నివాళులు అర్పించకపోవడమే కాకుండా ప్రజలు, ప్రజాసంఘాలకు కూడా ఆ అవకాశం ఇవ్వకుండా స్మృతివనానికి తాళం వెయ్యడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తంచేశారు. చేసిన తప్పునకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ భారీ విగ్రహాన్ని కేసీఆర్ నిర్మించడం వల్లే అలా వ్యవహరిస్తే, అదే కేసీఆర్ కట్టిన సచివాలయంలోనూ కూర్చోవడం మానేయాలని, కేసీఆర్ తీసుకొచ్చిన మిషన్ భగీరథ నుంచి తాగునీరు ఇవ్వకుండా మరో వ్యవస్థ ద్వారా నీళ్లివ్వాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ మరణం తర్వాత నాలుగు దశాబ్దాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా ఆయనకు భారతరత్న ఇచ్చేందుకు మనసు రాలేదని మండిపడ్డారు. దళితులను, మైనార్టీలను కాంగ్రెస్ ఓటుబ్యాంకుగా భావిస్తున్నదని, ఆ పార్టీపై ఎవరికైనా భ్రమలు ఉంటే తొలగించుకోవాలని నిరంజన్‌రెడ్డి సూచించారు.

15 కాదు 5 సీట్లు గెలవండి

తమ పోరాటం ఇకపై బీజేపీపైనేనని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చెప్పడం హాస్యాస్పదమని నిరంజన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల భావోద్వేగాలు ఆయనకు అర్థంకావని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ఓట్లు, సీట్లు మాత్రమే తెలుసని విమర్శించారు. కాంగ్రెస్ 'మిషన్ 15' అంటున్నదని, ఆ పార్టీకి చేతనైతే పక్కన ఒకటి తీసేసి 5 సీట్లలో గెలవాలని సవాలు విసిరారు. అసెంబ్లీలో కేసీఆర్ ఒక్కరుగా ఉన్నప్పుడే కాంగ్రెస్ పనిపట్టి మెడలు వంచారని గుర్తుచేశారు. ఎన్నికల తర్వాత ఎవరేంటో తెలుస్తుందని చెప్పారు. వేణుగోపాల్‌కు చేతనైతే రేవంత్ సిట్టింగ్ స్థానం మల్కాజిగిరి, ఆయన ఇన్‌చార్జిగా ఉన్న చేవెళ్ల, సొంతస్థానం మహబూబ్‌నగర్‌లో పార్టీని గెలుపించుకోవాలని సవాలు విసిరారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ నేతలు అహంకారంతో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము తిరిగి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తంచేశారు.

కండువాలు కప్పడంలో బిజీ

కాంగ్రెస్ పార్టీ పాలనను గాలికి వదిలేసి కండువాలు కప్పడంలో బిజీగా ఉందని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. యాసంగి ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తారా? ఇవ్వారా? స్పష్టంచేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల పేరుతో ఎగ్గొడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తమ హయాంలో కనుమరుగైన ట్యాంకర్లను కాంగ్రెస్ మళ్లీ తీసుకొచ్చిందని, ఒక్క మార్చి నెలలోనే హైదరాబాద్‌లో 1.75 లక్షల నీటి ట్యాంకర్లను వాడారని, ఇవి ప్రభుత్వ ట్యాంకర్ల లెక్కమాత్రమేనని తెలిపారు. పంటలు ఎండుతుంటే సీఎం ఐపీఎల్ మ్యాచ్‌లకు వెళ్తారని, కాంగ్రెస్ మంత్రులు, సీఎం చిత్రవిచిత్రంగా ప్రవర్తిస్తున్నారని నిరంజన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

జ్యుడీషియల్ కస్టడీకి కవిత

23న తదుపరి విచారణ

ఢిల్లీ, ఏప్రిల్ 15: ఢిల్లీ మద్యం విధానం కేసులో సీబీఐ కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కవితకు రౌస్ ఎవెన్యూ కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించింది.

ఇదే వ్యవహారంలో ఈడీ నమోదు చేసిన కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీ ఈ నెల 23 వరకు ఉండటంతో సీబీఐ కేసులోనూ అదే తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తున్నట్టు జడ్జి కావేరీ బవేజా పేర్కొన్నారు. తదుపరి విచారణను ఈ నెల 23కు వాయిదా వేశారు. సీబీఐ కస్టడీకి ఇచ్చిన గడువు ముగియడంతో సీబీఐ అధికారులు ఆమెను సోమవారం కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా సీబీఐ తరఫున సీనియర్ అడ్వకేట్ పంకజ్‌కుమార్ వాదనలు వినిపిస్తూ.. విచారణకు కవిత సహకరించలేదని చెప్పారు. కేసు వివరాలతో 11 పేజీల రిమాండ్ కాపీని అందజేశారు. శరత్‌చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ.14 కోట్ల గురించి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, శరత్‌చంద్రారెడ్డి, బుచ్చిబాబు, విజయ్ నాయర్ సహా నిందితులతో జరిగిన సమావేశాల గురించి కవితను విచారణ చేసినట్టు తెలిపారు. కవిత సరైన సమాధానాలు ఇవ్వలేదని చెప్పారు. ఆమెకు 14 రోజులపాటు జ్యుడీషియల్ కస్టడీ విధించాలని కోరగా కోర్టు 9 రోజులే విధించింది. దీంతో ఆమెను మళ్లీ తీహార్ జైలుకు తరలించారు.

ఇది బీజేపీ కస్టడీ: కవిత

కోర్టు నుంచి వస్తున్న సమయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల మాట్లాడుతూ.. ఇది సీబీఐ కస్టడీ కాదని, బీజేపీ కస్టడీ అని అభివర్ణించారు. కోర్టు బయట బీజేపీ నేతలు చేసిన ఆరోపణలనే విచారణలో సీబీఐ అధికారులు ప్రశ్నించారని చెప్పారు. గత రెండేండ్ల నుంచి అడిగిందే అడుగుతున్నారని, కొత్తదేమీ ప్రశ్నించడం లేదని అన్నారు. కోర్టుకు హాజరయ్యే సమయంలో కవిత ఉత్సాహంగా, ధైర్యంగా ఉన్నారు. జై తెలంగాణ నినాదాలు చేశారు. ఆమె చేతిలో జపమాల కనిపించింది. కోర్టు ఆవరణలో కవిత మాట్లాడటంపై జడ్జి అసంతృప్తి వ్యక్తం చేశారు. కోర్టు బయట మాట్లాడుకోవచ్చునని అన్నారు. మీడియా అడిగితేనే కవిత మాట్లాడారని ఆమె లాయర్ మోహిత్‌రావు చెప్పారు. దీనిపై జడ్జి స్పందిస్తూ, ఏం చెప్పదల్చుకున్నా విచారణ సమయంలో సీబీఐకి చెప్పాలని అన్నారు.

నిరంతరం జైల్లోనే ఉంచేలా కుట్ర

ఏకపక్షంగా సాగుతున్న ఈడీ, సీబీఐ విచారణ • ఎన్నికల్లో కవిత స్టార్ క్యాంపెయినర్ అని తెలిసే అరెస్టు

- ఆమెకు వ్యతిరేకంగా ఆధారాలు లేవు
- అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు
- ఢిల్లీ కోర్టులో కవిత బెయిల్ పిటిషన్.. నేడు విచారణ జరుపనున్న ధర్మాసనం



న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: 'ఢిల్లీ మద్యం కేసు దర్యాప్తు రాజకీయ కుట్రలో భాగంగానే కొన'సాగు'తున్నది. కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించేందుకు కేవలం ఒక్కరోజు ముందు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసింది. చార్జిషీట్‌లో కవిత పేరు లేకపోయినా సాక్షిగా విచారణ చేసిన ఈడీ ఎన్నికల ముందు ఏకపక్ష దర్యాప్తునకు శ్రీకారం చుట్టింది. అదేబాటలో సీబీఐ కూడా పయనిస్తున్నది. లోక్‌సభ ఎన్నికల్లో కవిత బీఆర్ఎస్ తరఫున స్టార్ క్యాంపెయినర్‌గా కీలకపాత్ర పోషిస్తారని తెలిసిన తర్వాతే ఈడీ, సీబీఐ దర్యాప్తు వేగాన్ని పెంచాయి. ఆమె నిరంతరం జైల్లోనే ఉండేలా దర్యాప్తు సంస్థలు కుట్రలు చేస్తున్నాయి' అంటూ కవిత బెయిల్ పిటిషన్‌లో ఆమె తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. మద్యం విధానం వ్యవహారంలో సీబీఐ నమోదు చేసిన కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ రౌస్ ఎవెన్యూ కోర్టులో సోమవారం 664 పేజీలతో కూడిన బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై కోర్టు మంగళవారం విచారణ జరిపే అవకాశం ఉన్నది.

ఆధారాలు లేకుండానే అరెస్టు

ఈ కేసులో కవితకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేకపోయినా ఈడీ, ఆ తరువాత సీబీఐ అరెస్టు చేశాయని, ఇదంతా ఓ కుట్రలో భాగంగానే జరుగుతున్నదని బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. పది రోజుల్లో నామినేషన్ల ప్రక్రియ మొదలు కానున్న తరుణంలో సీబీఐ అరెస్టు చేసిందని, ఈడీ వేసిన ప్రశ్నలనే సీబీఐ కూడా వేస్తున్నదని తెలిపారు. 'కొత్త విషయాలు అడగటం లేదు. ఒక ప్రశ్నకు ఒకే సమాధానం ఉంటుంది. జవాబు తెలియకపోతే తెలియదనే చెప్తాం. అదే ప్రశ్నను తిప్పితిప్పి ప్రశ్నించినప్పుడు మౌనం వహిస్తే.. దీనిని దర్యాప్తునకు సహకరించడం లేదని అంటున్నారు. కేసు దర్యాప్తును కొన'సాగ'దీస్తూ పిటిషనర్‌ను నిరంతరం జైల్లోనే ఉంచేందుకు ప్రయత్నించడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే. నిజానికి దర్యాప్తు సంస్థల వద్ద ఆధారాలు లేవు. సీఆర్పీసీలోని సెక్షన్ 439, 437ల ప్రకారం సీబీఐ కేసులో బెయిల్ ఇవ్వాలి. కవిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వైద్య పరీక్షల నివేదికలు, మందుల వివరాలను పరిగణనలోకి తీసుకోవాలి' అని విజ్ఞప్తి చేశారు.

కవితకు తీవ్ర అనారోగ్య సమస్యలు

దాదాపు 20 ఏండ్ల క్రితం కవిత చేతి మణికట్టు వద్ద ఎముక విరిగిందని, గర్భాశయం, అండాశయంలో సమస్యలున్నాయని, ఇందుకు ఆమె ఔషధాలు తీసుకుంటున్నారని బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. కవితను ఈడీ అరెస్టు చేసినప్పుడు ఆమెకు హైబీపీ వచ్చిందని తెలిపారు. ఆ రోజు రాత్రి 3:35 కి వైద్యులు లెబెటేలాల్ ఇంజెక్షన్ ఇచ్చారని, ఆ తర్వాతే బీపీ సాధారణ స్థాయికి వచ్చిందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. కవితకు ఉన్న ఇద్దరు కుమారుల్లో ఒకరు మైనర్ అని, వాళ్లను చూసుకోవాల్సిన బాధ్యత ఆమెపై ఉన్నదని తెలిపారు.

కీలుబొమ్మగా దర్యాప్తు సంస్థలు

'కవితకు వ్యతిరేకంగా రాజకీయ కుట్ర జరుగుతున్నది. కేంద్ర దర్యాప్తు సంస్థలు కీలుబొమ్మగా వ్యవహరిస్తున్నాయి. ఢిల్లీ మద్యం విధానం నిర్ణయంలో కవితకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఏ కోశాన సంబంధం లేదు. అయినా దర్యాప్తు సంస్థలు ఆమెను కేసులో ఇరికించేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. 2022 డిసెంబర్‌లో సీఆర్పీసీ సెక్షన్ 160 ప్రకారం కవితను ఆమె నివాసంలో సీబీఐ విచారించింది. దినేశ్ అరోరా, శరత్‌చంద్రారెడ్డి, మాగుంట రాఘవ, బుచ్చిబాబు అప్రూవర్లుగా మారిన వెంటనే వాళ్లకు బెయిల్ వచ్చింది. ఇతర నిందితులు విజయ్ నాయర్, చరణ్‌ప్రీత్‌సింగ్, అరవింద్‌కుమార్‌సింగ్‌కు ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మహిళ అయిన కవితకు కూడా బెయిల్ ఇవ్వాలి. బెయిల్ పొందేందుకు ఆమె అన్ని విధాలా అర్హురాలు' అని పేర్కొన్నారు.

బండి చెప్పిన జోస్యమే ఇది

గతంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకుడు బండి సంజయ్‌కుమార్ చేసిన వ్యాఖ్యల గురించి కవిత తన బెయిల్ పిటిషన్‌లో ప్రస్తావించారు. ఢిల్లీ మద్యం కేసు దర్యాప్తు తొలి దశలో ఉండగా, 2022 డిసెంబర్ 4న బండి సంజయ్.. కవిత అరెస్టు తప్పదని వ్యాఖ్యానించారని తెలిపారు. 'అప్పుడు బండి చెప్పిన జోస్యమే నిజమైంది. అప్పుడే నేను షాక్‌కు గురయ్యాను. ఆనాటి బండి సంజయ్ ప్రకటనను గమనంలోకి తీసుకుంటే వాస్తవాలను బేరీజు వేస్తే పిటిషనర్ కవితపై అభియోగాలకు ఆధారాలే లేవని స్పష్టమవుతుంది. దీనికితోడు కేంద్ర సంస్థల దర్యాప్తు ఏకపక్షంగా సాగుతున్నది. నిష్పక్షపాతంగా జరగడం లేదు. ఈ కేసులో కవిత పాత్ర ఉన్నదని నిరూపించేందుకు దర్యాప్తు సంస్థలు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయి. నిజానికి ఈ కేసుతో కవితకు సంబంధం లేదని దర్యాప్తు అధికారులకు కూడా తెలుసు' అని వివరించారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/లఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73431391	యేరువ అర్పిత	28-02-22	45000	0042-సికింద్రాబాద్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
2	74150637	వీరభద్రరావు పేరిశెట్టి	28-04-23	61000	0042-సికింద్రాబాద్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
3	74193330	వీరభద్రరావు పేరిశెట్టి	15-05-23	35000	0042-సికింద్రాబాద్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
4	73994205	గోపాల్‌శెట్టి అవినాష్	14-02-23	250000	0045-చందానగర్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
5	74233392	అడారి శ్రీనివాస్	29-05-23	22000	0045-చందానగర్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
6	73117716	బూసాని దివ్య	08-07-21	330000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	25-04-2024 3.30 PM
7	74041162	అశోక్ కుమార్ బి	07-03-23	432000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	25-04-2024 3.30 PM
8	73594892	కనిపి బ్రేనాడ్	01-07-22	27000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	25-04-2024 3.30 PM
9	74000761	MD అఫ్రోజ్	16-02-23	102000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	25-04-2024 3.30 PM
10	72409567	వసంత్ కుమార్ పుస్తే	05-02-20	2049583	0377-వెస్ట్‌మారేడ్‌పల్లి -హైదరాబాద్	24-04-2024 3.30 PM
11	74165200	గంటే హరి	03-05-23	56200	0521-బంజారాహిల్స్-హైదరాబాద్	25-04-2024 3.30 PM
12	74195237	గంటే హరి	15-05-23	24200	0521-బంజారాహిల్స్-హైదరాబాద్	25-04-2024 3.30 PM
13	72896274	శంకర రెడ్డి వెన్నపూస	28-01-21	910432.34	0642-SR నగర్-హైదరాబాద్	25-04-2024 3.30 PM
14	73416090	సాంబశివరావు మాలమంతి	14-02-22	510000	0642-SR నగర్-హైదరాబాద్	25-04-2024 3.30 PM
15	74395656	ఉప్పేరి కౌసల్య	24-07-23	77000	0642-SR నగర్-హైదరాబాద్	25-04-2024 3.30 PM
16	74457469	యంపొంగు సునీత	14-08-23	95000	0642-SR నగర్-హైదరాబాద్	25-04-2024 3.30 PM
17	73661158	మేకల తిరుపతి	17-08-22	35000	0743-మంచిర్యాల	25-04-2024 3.30 PM
18	74266077	వెంకటేశ్వరరావు పాపోలు	07-06-23	80000	0811-రామచంద్రపురం-హైదరాబాద్	25-04-2024 3.30 PM
19	73985865	బోయ అంజన్ కుమార్	09-02-23	62700	1014-మహబూబ్‌నగర్	24-04-2024 3.30 PM
20	74709571	యాటా రాజేందర్ రెడ్డి	28-11-23	517000	1021-మియాపూర్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
21	72959216	పిర్ల బాలశ్రీనివాస్	10-03-21	62000	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	24-04-2024 3.30 PM
22	74492954	బోయ గోవర్ధన్ కుమార్	30-08-23	61000	1041-కుతుబుల్లాపూర్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
23	73641704	గడ్డం రాఘవేంద్ర రెడ్డి	04-08-22	1180000	1042-ఉప్పల్-హైదరాబాద్	26-04-2024 3.30 PM
24	74455262	సయ్యద్ అష్ఫాకర్ రెహమాన్	14-08-23	50000	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
25	74826025	జంగిలి లత	10-01-24	130000	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
26	72385519	నారాయణ అల్లెం	20-01-20	524351	1628-విద్యానగర్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
27	73931462	సైదులు రేఖ	13-01-23	29000	1637-సూర్యాపేట	24-04-2024 3.30 PM
28	74352960	యర్రవల్లి నరేందర్ రెడ్డి	10-07-23	160000	1640-మేడ్చల్-హైదరాబాద్	25-04-2024 3.30 PM
29	74609748	మహ్మద్ ఖలీల్ అహ్మద్	13-10-23	200000	1995-బంజారా హిల్స్, రోడ్ నెం 12 -హైదరాబాద్	26-04-2024 3.30 PM
30	453716007	మనుమాల వెంకటరావు	13-06-22	190000	2019-కొండాపూర్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
31	73462985	వైఎస్ మధు హరినాథ్	25-03-22	80000	2023-కుషాయిగూడ-హైదరాబాద్	25-04-2024 3.30 PM
32	74201353	వెంకట రెడ్డి గుజ్జుల	17-05-23	65000	2023-కుషాయిగూడ-హైదరాబాద్	25-04-2024 3.30 PM
33	458963753	మహమ్మద్ ఖాసిం	11-07-23	125700	2083-జూబ్లీ హిల్స్, రోడ్ నెం 36-హైదరాబాద్	25-04-2024 3.30 PM
34	74802877	మహమ్మద్ ఖాసిం	02-01-24	75000	2083-జూబ్లీ హిల్స్, రోడ్ నెం 36-హైదరాబాద్	25-04-2024 3.30 PM
35	72891460	బొడిగె రవీందర్	25-01-21	68000	2323-మెట్‌పల్లి	24-04-2024 3.30 PM
36	74087940	శివ ప్రసాద్ పెమ్మడి	29-03-23	112000	2390-మదీనగూడ-హైదరాబాద్	24-04-2024 3.30 PM
37	74634945	గంగాధరం కొరముట్ల	26-10-23	285000	2398-సనత్‌నగర్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
38	73607095	రామ్‌వత్ రవి	11-07-22	64000	2604-యూసుఫ్‌గూడ-హైదరాబాద్	26-04-2024 3.30 PM
39	73385614	కేతాన్ ప్రవీణ్ చౌహాన్	17-01-22	53000	3947-జయభేరి ఎన్‌క్లేవ్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
40	74397066	నిహార్ రంజన్ స్వైన్	24-07-23	53100	3949-నిజాంపేట-హైదరాబాద్	26-04-2024 3.30 PM
41	73921630	మహ్మద్ తాజుద్దీన్	09-01-23	66000	4205-ములుగు, RD వరంగల్	24-04-2024 3.30 PM
42	74469871	కల్లా వికాస్	19-08-23	45000	4216-హైటెక్ సిటీ 2-హైదరాబాద్	25-04-2024 3.30 PM
43	73238943	ఏయిల్నేని వేణు రావు	20-09-21	41000	4262-రామంతపూర్-హైదరాబాద్	26-04-2024 3.30 PM
44	73815680	బన్వారీలాల్ ఉపాధ్యాయ	17-11-22	63000	4262-రామంతపూర్-హైదరాబాద్	26-04-2024 3.30 PM
45	73892417	బన్వారీలాల్ ఉపాధ్యాయ	26-12-22	41000	4262-రామంతపూర్-హైదరాబాద్	26-04-2024 3.30 PM
46	73514391	ముసునూరి నీలిమా దేవి	07-05-22	110000	4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్	25-04-2024 3.30 PM
47	73775812	మహమ్మద్ ఖాసిం	27-10-22	188500	4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్	25-04-2024 3.30 PM
48	74031278	కె శివానందకుమార్	02-03-23	76000	4326-మూసారాంబాగ్ -హైదరాబాద్	24-04-2024 3.30 PM
49	73841800	N మధు రాజేష్	01-12-22	52000	4326-మూసారాంబాగ్ -హైదరాబాద్	24-04-2024 3.30 PM
50	73722939	నోముల శివ	22-09-22	107000	4343-కొంపల్లి-హైదరాబాద్	24-04-2024 3.30 PM
51	74050813	నోముల శివ	13-03-23	73000	4343-కొంపల్లి-హైదరాబాద్	24-04-2024 3.30 PM
52	74234737	కుక్కల నాగ సాయి	29-05-23	225000	4348-కళ్యాణ్ నగర్ -హైదరాబాద్	24-04-2024 3.30 PM
53	73943931	నేనావత్ జెవెందర్	20-01-23	29000	4380-కల్వకుర్తి	24-04-2024 3.30 PM
54	73941569	సట్ల శ్రీనివాస్	20-01-23	71000	5093-నల్గొండ 3	25-04-2024 3.30 PM
55	74483148	గడమల్ల రమేష్	25-08-23	114000	5391-గండిపేట-హైదరాబాద్	26-04-2024 3.30 PM
56	73461549	రాథోడ్ పరశురాం	24-03-22	81000	5457-జీరంగూడ-హైదరాబాద్	25-04-2024 3.30 PM
57	74288055	చిందం శ్రీనివాస్	15-06-23	110000	5633-బోడుప్పల్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
58	74267993	సామల రమ్య	07-06-23	336800	6896-తుంకుంట-హైదరాబాద్	26-04-2024 3.30 PM
59	74441697	సయ్యద్ అష్ఫాకర్ రెహమాన్	08-08-23	250000	8332-కాంచన్ బాగ్-హైదరాబాద్	24-04-2024 3.30 PM
60	73642570	నాగభూషణ్ రెడ్డి దుగనపల్లి	04-08-22	118000	9087-SR నగర్-హైదరాబాద్	25-04-2024 3.30 PM
61	73582858	దేవరకొండ రఘు	22-06-22	226000	9383-నానక్రామ్‌గూడ-హైదరాబాద్	26-04-2024 3.30 PM
62	74486840	యాదుల్లా రమేష్	28-08-23	36700	9608-దిల్‌సుఖ్‌నగర్, PNT కాలనీ -హైదరాబాద్	24-04-2024 3.30 PM
63	74468346	గోగా కిరణ్	19-08-23	79000	9609-బండ్లగూడ-హైదరాబాద్	24-04-2024 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్ల రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్,
తేది: 16-04-2024

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్